స్కిల్ హబ్‌ను వినియోగించుకోవాలి

ప్రజాశక్తి-గోపాలపురం

నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో ఒక స్కిల్ హబ్‌ను ప్రారంభిస్తున్నారని, యువత దీన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపిడిఒ ఆర్.శ్రీదేవి ఒక ప్రకటనలో తెలిపారు. మండల పరిషత్ కార్యాలయంలో ఫిట్టర్ ఫ్యాబ్రికేషన్, కస్టమర్ రిలేషన్‌షిప్ నాన్ వాయిస్ కోర్సుల్లో శిక్షణ ఇవ్వనున్నారని, అనంతరం ప్రముఖ సంస్థల్లో ఉద్యోగావకాశాలు కల్పిస్తారని చెప్పారు. ఈ కోర్సుల్లో చేరడానికి ఇంటర్ ఆ పై చదివిన 19 నుంచి 30 ఏళ్ల సంవత్సరాల మధ్య వయసుగలవారు అర్హులన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు వివరాలకు 8499943366 ఫోన్ నెంబరులో సంప్రదించవచ్చని చెప్పారు.

కుంగుతున్న రహదారి

- పట్టించుకోని యంత్రాంగం
- ప్రాణాంతకంగా ప్రయాణం

ప్రజాశక్తి-కడియం

ఆలమూరు మండలం మడికి జాతీయ రహదారి నుంచి మండపేట మండలం మెర్నిపాడు వరకూ కడియం మండలంలోని పలు గ్రామాల మీదుగా మండలంలోనే అధిక శాతం కలిగిన తారు రోడ్డు నాణ్యతాలోపంతో కుంగిపోతుంది. సుమారు రూ.10 కోట్ల సిఆర్ఎఫ్ నిధుల వ్యయంతో 13.5 కిలోమీటర్ల మేర ఈ రహదారిని రోడ్లు, భవనాల శాఖ ఆధ్వర్యంలో 5 పనులుగా విభజించి నిర్మాణం చేపట్టి అనతికాలంలోనే పూర్తి చేసారు. రహదారి పూర్తి చేసిన ఒక సంవత్సరం కూడా పూర్తికాకుండానే ఈ

ప్రమాదకరంగా ఉన్న రోడ్డు

రహదారి పలుచోట్ల కంగిపోయి, బీటలు తీయడం మొదలయ్యింది. ప్రస్తుతం 2వ సంవత్సరం గడుస్తున్నా ఇప్పటివరకూ ఏ విధమైన మరమ్మతులూ చేపట్టలేదు. సింగిల్ రోడ్డు కావడం, అనేక చోట్ల రోడ్డు కుంగిపోయి పాడవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అనేక మంది ప్రయాణికులు తరచూ ప్రమాదాలకు గురై గాయాలపాలవుతున్నారు. ఇటీవల కాలంలో ఇదే రోడ్డుపై దుళ్ల గ్రామ సమీపంలో ఇద్దరు యువకుల బైకులు ఢీకొన్న సంఘటనలో ఒకరు మృతి చెందగా, మరో యువకుడు తీవ్ర గాయాలపాలయ్యాడు. అయినా సంబంధిత అధికారులు స్పందించకపోవడం, రోడ్డు మరమ్మతులు చేపట్టకపోవడం, కనీసం ఆయా ప్రాంతాల్లో రక్షణ చర్యలు కూడా చేపట్టకపోవడంతో అధికారుల తీరును పలువురు తప్పుబడుతున్నారు.

ఈ రహదారిలో ప్రయాణికులు, వాహనదారుల రక్షణలో భాగంగా రహదారికి ఇరువైపులా ఎడ్జ్ లైన్ (పెయింట్ వర్క్) కూడా పూర్తిచేశారు. ఎడ్జ్ లైన్ మీదుగా రాత్రివేళల్లో సురక్షితంగా ప్రయాణాలు కొనసాగించేందుకు ఎరుపురంగు స్టడ్స్ కూడా అతికించారు. ఈ ఎడ్జ్ లైన్ స్టడ్స్‌పై పచ్చగడ్డి కమ్మేయడంతో నిరుపయోగంగా మారాయి. రోడ్డుకు ఇరువైపులా కొన్నిచోట్ల మార్జిన్ బెర్మ్ లు ఏర్పాటు చేయలేదు. మరికొన్ని చోట్ల ఎడ్జ్ లైన్ పూర్తిచేయడానికి కూడా మార్జిన్ లేకపోవడంతో గాలికొదిలేశారు. రోడ్డుకు ఒకవైపు పంట, మురుగు కాల్వలు, మరోవైపు నర్సరీలు, పంటపొలాలు ఉండటం, రోడ్డు నిర్మాణం అనంతరం మార్జిన్ బెర్మ్‌లు ఏర్పాటు చేయకపోవడంతో ప్రయాణికులకు తిప్పలు తప్పడం లేదు. ఈ రహదారి ప్రయాణం నరక ప్రాయంగా మారిందని పలువురు వాపోతున్నారు. నాణ్యత లేకుండా రోడ్డు నిర్మాణ పనులు పూర్తి చేయడం, అధికారుల పర్యవేక్షణ కొరవడటం ఈ దుస్థితికి కారణమని ప్రజలు, ప్రయాణికులు, వాహనదారులు, రైతులు ఆరోపిస్తున్నారు. ప్రజల ప్రాణాలతో చెలగాటం చేయడం అధికారులకు, గుత్తేదారులకు తగదని హెచ్చరిస్తున్నారు. తక్షణం సంబంధిత అధికారులు స్పందించి నాణ్యతతో మరమ్మతు చేపట్టాలని కోరుతున్నారు. ఈ రహదారి నిర్మాణం చేపట్టిన గుత్తేదారునకు 1, 2 నెలల్లోనే గడువు తీరనుందని, గుత్తేదారునకు మరమ్మతుల ఖర్చులు మిగిల్చే యోచనలో అధికారులు ఉన్నట్లు ప్రజలు ఆరోపిస్తున్నారు. గుత్తేదారులు ఇచ్చే పైసలకు కక్కుర్తి పడి అధికారులు రహదారి దుస్థితిపై కనీసం స్పందించకపోవడం, గుత్తేదారునితో మరమ్మతు చేయించే ప్రయత్నం కూడా చేయకపోవడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నారు. దీనిపై సంబంధిత అధికారులను వివరణ కోరేందుకు పలుమార్లు ప్రయత్నించగా అధికారులు స్పందించలేదు. ఒక అధికారి అరకొరగా స్పందిస్తూ తాను ఇటీవల కాలంలో బాధ్యతలు చేపట్టానని, రహదారికి సంబంధించి పూర్తి సమాచారం తనవద్ద లేదని, మరోసారి సంప్రదించాలని బదులిచ్చారు. అనంతరం ఆయన కూడా స్పందించలేదు.

కుంగిపోయిన రహదారి

వెంటనే మరమ్మతులు చేయాలి

నేను ప్రతిరోజూ వత్తి రీత్యా ఈ రోడ్డు మీదుగా ప్రయాణం కొనసాగిస్తాను. రోడ్డు పలుచోట్ల పగిలి, కుంగి అధ్వానంగా తయారయ్యింది. ప్రజలు, రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వెంటనే నాణ్యతతో కూడిన మరమ్మతులు చేపట్టాలి.

- కోసూరి లక్ష్మీ నారాయణ, వ్యాపారి, దుళ్ల, కడియం మండలం.

అధికారులు స్పందించాలి

ఈ రహదారి గతంలో అధ్వానంగా ఉండేది, కొన్ని నెలల క్రితం తారు రోడ్డు వేశారు. అనతి కాలంలోనే పలుచోట్ల రోడ్డు ధ్వంసమయ్యింది. ఈ రహదారి ప్రయాణంలో పలు ప్రమాదాలు చోటుచేసుకోవడంతో అనేక మంది గాయాలపాలయ్యారు. ప్రజల ప్రాణాలు పోతున్నా అధికారులు స్పందించకపోవడం తీవ్ర ఆవేదన కలిగిస్తోంది. ఇప్పటికైనా అధికారులు మొద్దు నిద్ర వీడి ప్రజల ప్రాణాలు కాపాడే ప్రయత్నం చేయాలి.

- యర్రంశెట్టి వీరబాబు, మురమండ, కడియం మండలం.

మహిళలతో మాట్లాడుతున్న మంత్రి

'దిశ'తో మహిళలకు రక్షణ

ప్రజాశక్తి-చాగల్లు

మహిళలు ఆపదలో ఉంటే తక్షణమే రక్షించేలా రాష్ట్ర ప్రభుత్వం దిశ యాప్ ఏర్పాటు చేసిందని హోమ్ శాఖ మంత్రి తానేటి వనిత పేర్కొన్నారు. ధారవరం గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో మంత్రి పర్యటించారు. ఈ సందర్భంగా మంత్రి వనిత మాట్లాడుతూ గ్రామంలో మన ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మూడేళ్లలో ప్రతి పేదవారికీ ప్రయోజనం కలిగిందని, వైసిపి అధికారంలోకి వచ్చాక పార్టీలకు రాజకీయాలకు అతీతంగా అర్హులకు పథకాలను వర్తింపజేస్తున్నామన్నారు. దళారుల ఆశ్రయించాల్సిన అవసరం లేదని, ఎవరి చుట్టూ తిరగ నవసరం లేదని చెప్పారు. ఇచ్చిన హామీలే కాక ఇవ్వని హామీలు కూడా అమలు చేసి సిఎం జగన్ ప్రజల మనసులో ఉన్నారని తెలిపారు. జిల్లాలో 4,596 సంఘాలకు రూ.45.51 కోట్ల మేర సున్నా వడ్డీ రాయితీని అందించామన్నారు. రాష్ట్రంలో 32 లక్షల ఇళ్ల స్థల పట్టాలు ఇచ్చి, ఇళ్లు కట్టించి ఇస్తున్నట్లు చెప్పారు. అర్హత ఉండి ఇళ్ల స్థలాల కోసం దరఖాస్తు చేసుకుంటే 90 రోజుల్లో ఇంటి స్థలం ఇచ్చే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి మట్టా వీరాస్వామి, సర్పంచ్ మద్దుకూరి రవి ప్రసాద్ పాల్గొన్నారు.

సమావేశంలో పాల్గొన్న నాయకులు

ఉద్యోగుల ఆర్థిక బకాయిలు చెల్లించాలి

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

ఉద్యోగ ఉపాధ్యాయుల అర్థిక బకాయిలను వెంటనే చెల్లించాలని యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎన్.అరుణ కుమారి డిమాండ్ చేశారు. లాలాచెరువు పాఠశాలలో శనివారం సిహెచ్.రెడ్డియ్య అధ్యక్షతన నిర్వహించిన కౌన్సిల్ సమావేశంలో ఆమె మాట్లాడారు. రూ.వేల కోట్ల ఆర్థిక బకాయిలు ప్రభుత్వం చెల్లించకుండా తాత్సారం చేయడం చాలా దారుణమని, దీనిపై తప్పక ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. ప్రభుత్వం ఇప్పటికైనా దిగివచ్చి పెండింగ్ ఆర్థిక బకాయిలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. జిల్లా అధ్యక్షులు పి.జయకర్ మాట్లాడుతూ సిపిఎస్ విధానాన్ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం ఎన్నికల అధికారి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.షరీఫ్ ఆధ్వర్యంలో నూతన కౌన్సిల్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికైన వారిని పలువురు అభినందించారు.

జగనన్న కాలనీల్లో సదుపాయాల కల్పన

ప్రజాశక్తి-రాజానగరం

జగనన్న కాలనీల్లో మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నట్లు కలెక్టర్ డాక్టర్ కె.మాధవీలత పేర్కొన్నారు. శనివారం స్థానిక సంపత్ నగర్‌లోని జగనన్న లే అవుట్‌ను ఆమె ఆకస్మికంగా సందర్శించి లబ్ధిదారులతో కలెక్టర్ ముఖాముఖి మాట్లాడారు. ఎవరైనా సొంతింటిని కట్టుకోవాలంటే ఒకటికి నాలుగుసార్లు ఆలోచించి మాత్రమే ముందుకు వెళ్లాలని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా స్థలం ఇవ్వటమే కాక ఆ ఇంటి నిర్మాణానికి అవసరమైన ఆర్థిక చేయూతతో పాటుగా ఇసుక, సిమెంట్, ఐరన్, నీటి వనరులు ఆయా లే అవుట్ల వద్ద గృహాలు నిర్మించుకుని లబ్ధిదారులకు అందుబాటులోకి తీసుకు వచ్చినట్టు చెప్పారు. పేదలందరికీ సొంతింటి కల సాకారం కోసం రాష్ట్ర ప్రభుత్వం నవరత్నాల్లో భాగంగా చేయూతను ఇస్తున్నట్లు తెలిపారు. అంది వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ పథకం అమల్లో ఉన్నపుడే సొంతింటిని చేపట్టాలన్నారు. ప్రభుత్వం ఇంత మంచి స్థలం ఇచ్చి ఇళ్లు కట్టుకోండని చెపుతోందని, మీ తరువాత తరాలకు ఒక ఆస్తి అందించటానికి ఇది చక్కటి అవకాశం అని మాధవీలత పేర్కొన్నారు. సంపత్ నగరంలో ఇళ్ళ నిర్మాణం పూర్తి చేసుకున్న లబ్ధిదారులు కొమ్మిశెట్టి తులసి, యల్లా రాజేశ్వరి, చెల్లె కనకలక్ష్మి, మద్దుల గంగవేణి, బొరుసు నాగలక్ష్మి, ఆదిమూలం లక్ష్మి దుర్గ ఇళ్లను కలెక్టర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డిపిఒ పి.జగదాంబ, తహశీల్దారు పవన్ కుమార్, హౌసింగ్ డిఇ జి.పరమేష్, ఎఇ వివి.సత్యనారాయణ, ఎఇ పి.శ్రీనివాస్, ఆర్‌డబ్ల్యుఎస్ ఎఇ టి.సుబ్బారావు, సంపత్‌నగరం, కొండగుంటూరు సర్పంచులు పెంటగట్ల రామకష్ణ, ఉర్రింకల నాగలక్ష్మి శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి గంగాధర్, లబ్ధిదారులు పాల్గొన్నారు.

ఎస్‌సి, ఎస్‌టి సబ్ ప్లాన్ అమలుకు ఉద్యమం

రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం ప్రతినిధి

పోరాడి సాధించుకున్న ఎస్‌సి, ఎస్‌టి సబ్‌ప్లాన్ చట్టాన్ని కొనసాగించాలని పలువురు వక్తలు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో దళితులు, గిరిజనుల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. సబ్ ప్లాన్ చట్టాన్ని నిర్వీర్యం చేసే రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని వ్యతిరేకిస్తూ కెవిపిఎస్ ఆధ్వర్యంలో రాజమహేంద్రవరం డాక్టర్ బిఆర్.అంబేద్కర్ భవనంలో దళిత, గిరిజన ప్రజా సంఘాలు, రాజకీయ పార్టీల ప్రతినిధులతో శనివారం కెవిపిఎస్ రాష్ట్ర కమిటీ సభ్యుడు, జిల్లా కార్యదర్శి జువ్వల రాంబాబు అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి అరుణ్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఐక్య పోరాటాల ద్వారా సాధించుకున్న సబ్ ప్లాన్ చట్టాన్ని శాశ్వతంగా కొనసాగించాలని, తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం ఆర్డినెన్స్ తీసుకురావాలని డిమాండ్ చేశారు. సబ్ ప్లాన్ చట్టం ఫలితంగా కేటాయించిన నిధులు పాలక ప్రభుత్వాలు ఇతర పథకాలకు వినియోగించి దుర్వినియోగానికి పాల్పడ్డాయని తెలిపారు. క్షేత్ర స్థాయిలో కొంతమేరైనా ప్రయోజనాలు లభించాయని తెలిపారు. ఈ చట్టం లేకపోతే రాబోయే రోజుల్లో మరిన్ని ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. దళిత, కార్మిక, విద్యార్థి, అభ్యుదయ ఉద్యమాలకు రాష్ట్రంలో రాజమహేంద్రరంలో ప్రత్యేక స్థానం ఉందని గుర్తు చేశారు. అదే స్ఫూర్తితో ప్రభుత్వం సబ్ ప్లాన్ కొనసాగించేంత వరకూ విశాల ఉద్యమం చేపట్టాలని డిమాండ్ చేశారు. కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి జువ్వల రాంబాబు మాట్లాడుతూ ఆర్థికంగా, సామాజికంగా వెనుకబడిన కులాల అభ్యున్నతి కోసం రాజ్యాంగంలో రిజర్వేషన్లు కల్పించారని గుర్తు చేశారు. ఆ లక్ష్యాలకు తూట్లు పొడిచేలా కేంద్రంలోని బిజెపి, రాష్ట్రంలోని వైసిపి విధానాలను అమలు చేస్తున్నాయని తెలిపారు. ప్రభుత్వ రంగ సంస్థలు ఒకొక్కటిగా ప్రైవేటీకరిస్తున్న నేపథ్యంలో దళిత, గిరిజన, మైనార్టీ, వెనుకబడిన తరగతుల యువత భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారుతోందని అన్నారు. సంక్షేమమే తమ ధ్యేయం అంటూ ప్రకటనలు గుప్పిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 27 పథకాలకు పూర్తిగా స్వస్థి చెప్పిందని వివరించారు. దళిత సంఘాలన్నీ ఏకతాటిపైకి వచ్చి క్షేత్రస్థాయిలో ప్రజలకు వివరించాలని తెలిపారు. ప్రగతిశీల కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు మస్తాన్ మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం కులాల వారీగా కార్పొరేషన్లు ప్రకటించి ప్రజలను మభ్యపెడుతోందని తెలిపారు. సబ్ ప్లాన్ నిధులను పాలక ప్రభుత్వాలు రాజకీయ లబ్ధి కోసం వ్యక్తిగత ప్రయోజనాలకోసం వినియోగించుకుంటున్నాయని తెలిపారు. ఎస్‌సి కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ కాశీ నవీన్ మాట్లాడుతూ జగన్ ప్రభుత్వ వైఖరిని ప్రతి ఒక్కరూ ఖండించాలని కోరారు. సబ్ ప్లాన్ నిధులు సాధించేందుకు జరిగే పోరాటాలకు తమ మద్దతు ఉంటుందని అన్నారు. కెఎన్‌పిఎస్ జిల్లా నాయకులు కోనాల లాజర్ మాట్లాడుతూ ఎస్‌సిలకు ప్రత్యేక సంక్షేమం చేకూర్చే 27 పథకాలకు నిధులు నిలిపివేసిందన్నారు. ఎస్‌సి కార్పొరేషన్‌ను మూడు ముక్కలుగా చేసి కేటాయింపులు చేయకపోవడం శాశ్వత ఉపాధిని కల్పించే భూమి కొనుగోలు పథకం వంటివి సైతం అటకెక్కించారని మండిపడ్డారు. సొనబోయిన రామారావు మాట్లాడుతూ చిన్న పరిశ్రమల స్థాపనకు సబ్ ప్లాన్ ద్వారా రుణాలు, వాహనాలు కొనుగోలు, షాపింగ్ కాంప్లెక్స్ కేటాయింపులు అంబేద్కర్ విదేశీ విద్య వంటి కార్యక్రమాలతో యువతకు ఉపాధి లభించిందని తెలిపారు. అటువంటి పథకాలను పేర్లు మార్చడం, కొన్ని పథకాలు నిలిపివేయటం దుర్మార్గమైన చర్య అని అన్నారు. బిఎస్‌పి నాయకులు ఇసుకపట్ల రాంబాబు, బద్దె జార్జి ఆంటోనీ, ఎస్‌సి, ఎస్‌టి సంఘం నాయకులు కోరుకొండ చిరంజీవి, రాష్ట్ర నాయకులు తాళ్లూరి బాబు రాజేంద్రప్రసాద్, సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎం.సుందర్ బాబు, చోళ రాజు, దళిత ప్రజా వేదిక రాష్ట్ర అధ్యక్షులు కొడమంచిలి రమణ, దళిత రక్షణ దళం, డాక్టర్ కె.వెంకట్రావు, మోత నాగలక్ష్మి, ఎల్ఐసి నాయకులు ఎస్.గన్నయ్య, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రాంబాబు, కార్యదర్శి ఎన్.రాజా, సిపిఎం నగర కార్యదర్శి బి.పవన్, దగ్గు అశోక్ కుమార్, మెరుపు జాన్ రాజు సమావేశంలో మాట్లాడారు.

సమావేశంలో మాట్లాడుతున్న రాంబాబు

పురుగుమందు అవశేషాలతో అనర్థం

ప్రజాశక్తి-గోపాలపురం

పురుగుమందు అవశేషాలు లేని పంటలు పండించాలని జిల్లా ప్రకతి వ్యవసాయ డైరెక్టర్ తాతారావు అన్నారు. శనివారం మండలంలోని చెరుకుమిల్లి గ్రామంలో ప్రకతి వ్యవసాయంలో వరి నాట్లు పై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తాతారావు మాట్లాడుతూ మానవాళికి హాని కలిగించే పురుగుమందు అవశేషాలు లేని పంటలు పండించాలన్నారు. ప్రకతి వ్యవసాయంలో నూతన విధానంలో కావేరి సన్నాలు, వరి పంట పండించడంపై అవగాహన కల్పించారు. ఈ పంట ఎకరాకు సుమారు 40 బస్తాలు వరకు దిగుబడి వస్తుందన్నారు. ఈ పంట విధానం నారుతో పని లేకుండా విత్తనాలని అడుగు దూరంలో గుచ్చాలని తెలిపారు. బీజామృతంతో ముందుగా విత్తన శుద్ధి చేసి విత్తనాలను అడుగు దూరంలో గుచ్చాలన్నారు. పురుగు మందుల అవశేషాలు లేకుండా పచ్చిరొట్ట ఘన ద్రవ జీవామతాలు, కషాయాల ద్వారా ఈ పంటలు పండించాలని అన్నారు. ఈ పంట కాలం సుమారు 120 రోజులకు చేతికొస్తుందన్నారు. అనంతరం చెరుకుపల్లి గ్రామానికి చెందిన కాకర్ల సురేష్ పొలంలో కావేరి సన్నాలు రకం నీటిలో నానబెట్టిన గింజలను అడుగు దూరంలో రెండు గింజలనుండి 5 గింజల వరకు నాటాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, కృపావతి, రాజ్యలక్ష్మి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

నర్సరీ దిగ్గజం రావిపాటి నారాయణ మృతి

ప్రజాశక్తి-కడియం



కడియపులంక శ్రీ విజయదుర్గ నర్సరీ వ్యవస్థాపకులు, ప్రముఖ దాత రావిపాటి ఆదినారాయణ (70) శుక్రవారం రాత్రి గుండెపోటుతో మృతి చెందారు. ఆయనకు భార్య మహాలక్ష్మి, కుమారులు రామకష్ణ, వెంకటేష్, కుమార్తె పెనుమాక నాగలక్ష్మి ఉన్నారు. వివాద రహితునిగా, దాతగా పేరుగాంచిన ఆయన మరణం పలువురిని కలచివేసింది. పార్టీలకతీతంగా అందరితో కలిసి ఉండే ఆదినారాయణ ఆధ్యాత్మిక కార్యక్రమాలకు, గ్రామాభివద్ధికి విరాళాలు ఇవ్వడంలో ముందుండేవారు. ఆదినారాయణ భౌతిక కాయాన్ని పలువురు రాజకీయ నాయకులు, నర్సరీ రైతులు సందర్శించి నివాళులర్పించారు.

డైరెక్టర్లుగా దొంతంశెట్టి, కొండపల్లి కొనసాగింపు

ప్రజాశక్తి-కడియం

రాష్ట్ర దేవాంగ సంక్షేమ అభివద్ధి సంస్థ డైరెక్టర్లుగా కడియం మండలం వీరవరం గ్రామానికి చెందిన మాజీ జెడ్‌పిటిసి దొంతంశెట్టి వీరభద్రయ్య, దుళ్ల గ్రామ సర్పంచ్ కొండపల్లి పట్టియ్య సతీమణి కొండపల్లి మల్లీశ్వరిని కొనసాగిస్తూ జిఒ విడుదలైనట్టు రాజమహేంద్రవరం రూరల్ వైసిపి కో-ఆర్డినేటర్ చందన నాగేశ్వరరావు తెలిపారు. రాష్ట్ర డైరెక్టర్లుగా మల్లేశ్వరి, వీరభద్రయ్యలు 2020లో నియమితులయ్యారు. రెండేళ్ల పదవీకాలం గతేడాది డిసెంబర్‌తో ముగియడంతో వారిని మరో రెండేళ్లు కొనసాగిస్తూ, బిసి వెల్ఫేర్ కార్యదర్శి జయలక్ష్మి ఉత్తర్వులు జారీ చేశారు. దేవాంగుల రాష్ట్ర డైరెక్టర్‌గా మరోసారి ఎంపికైన వీరభద్రయ్య, మల్లేశ్వరికి కడియం మండల వైసిపి సమన్వయకర్త సతీష్ చంద్ర స్టాలిన్, వైసిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గిరజాల బాబు, రాజమహేంద్రవరం అర్బన్ బ్యాంక్ చైర్మన్ రామకష్ణ తులసి అభినందనలు తెలిపారు. తమకు ప్రతిష్టాత్మకమైన పదవులు ఇవ్వడానికి కషి చేసిన చందన, ఎంపీ భరత్‌కు వారు కృతజ్ఞతలు తెలియజేశారు.

కార్టూ'నిజం'



ఉత్తీర్ణత సాధిస్తేనే ఫలితం

ప్రజాశక్తి-తాళ్లపూడి

పోలీస్ ఉద్యోగాల కోసం దరఖాస్తు చేసుకునే శిక్షణ తీసుకున్న విద్యార్థులంతా ఉత్తమ ఫలితాలతో ఉద్యోగం సాధిస్తేనే తమ కష్టానికి ఫలితం ఉంటుందని పలువురు వక్తలు అన్నారు. మండల మానవతా శాఖ ఆధ్వర్యంలో స్థానిక కరిబండి విద్యా సంస్థల ప్రాంగణంలో 35 రోజులుగా అభ్యర్థులకు ఇచ్చిన ఉచిత శిక్షణ శనివారంతో ముగిసింది. ఈ సందర్భంగా జరిగిన ముగింపు కార్యక్రమంలో మానవతా అధ్యక్షులు జోడాల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ తమ సంస్థ ఆధ్వర్యంలో వివిధ మండలాలకు చెందిన 35 మంది పోలీసు ఉద్యోగ దరఖాస్తుదారులకు పలువురు సచివాలయ ఉద్యోగులు ఉపాధ్యాయులు రిటైర్డ్ ఉద్యోగులు శిక్షణ ఇచ్చారని ఉద్యోగంలో చేరితేనే శిక్షకులకు మంచి గుర్తింపు వస్తుందని అంటూ తమ సంస్థ తరుపున శిక్షకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ శిక్షణ సమయంలో అభ్యర్థులకు ఉత్తీర్ణత సాధించే విధంగా మెలుకువలు తెలుపుతూ వారికి కావాల్సిన స్టడీ మెటీరియల్ కూడా మానవతా సేవా సంస్థ ఉచితంగా అందజేసింది. ఈ ముగింపు కార్యక్రమంలో అధ్యక్షులతోపాటు పూర్వపు అధ్యక్షులు అప్పన చంద్రదరగుప్త కోశాధికారి సిహెచ్.ఆంజనేయులు, రీజనల్ చైర్మన్ వి.చంద్రయ్య, కరిబండి సుబ్బారావు మెమోరియల్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ మురళి, శిక్షకుడు శ్రీధర్ పాల్గొన్నారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

షామియానా, లైటింగ్ సప్లయ్ కంపెనీల యజమానులు, కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని షామియానా లైటింగ్ ఓనర్స్, వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు అల్లవరపు నారాయణరావు కోరారు. శనివారం తాడిపర్రులో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి బస్వా ఏసుబాబు, కోశాధికారి దొమ్మేటి వెంకటేశ్వరరావు, నంద్యాల రమేష్, పెయ్యల గంగాబాలుడు, కానూరు నారాయడు, వేము కపావరం, వెలిగట్ల రాయుడు తదితర సభ్యులు పాల్గొన్నారు.

ధవళేశ్వరంలో వాహన తనిఖీలు

ప్రజాశక్తి-ధవళేశ్వరం

ధవళేశ్వరం అగ్రహారం రోడ్డు వద్ద పోలీసులు శనివారం వాహనాల తనిఖీని చేపట్టారు. రికార్డులు లేని వాహనాలు, త్రిబుల్ రైడింగ్ చేస్తున్న వాహనాదారులను వాహనాలను ఆపి అటువంటి వాహనాలను సీజ్ చేస్తామని ఎస్ఐ క్రాంతి కుమార్ తెలిపారు.

ఇళ్ల నిర్మాణాలు వేగవంతం

ప్రజాశక్తి - ఉండ్రాజవరం, గోకవరం

ఇళ్ల నిర్మాణానికి నిర్మాణ సామగ్రి సిద్ధంగా ఉందని, లబ్ధిదారులు త్వరితగతిన ఇళ్ళు నిర్మించుకోవాలని ఎంపిడిఒ ఎ.శ్రీనివాస్. సూచించారు. శనివారం హౌసింగ్ డే సందర్భంగా వెలగదుర్రు జగనన్న కాలనీలో లబ్ధిదారులకు ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఎఇ ఎం.విక్టర్ బాబు, మాట్లాడుతూ ప్రభుత్వం మంజూరు చేసిన సొంతింటి స్థలంలో లబ్ధిదారులు ఇళ్లు నిర్మించుకుని, సొంతింటి కలను నిజం చేసుకోవాలన్నారు. లబ్ధిదారులకు నిర్మాణంలో ఏదైనా అనుమానం కలిగితే తనను కలిసి నివత్తి చేసుకోవచ్చన్నారు. ఎటువంటి అపోహలను నమ్మవద్దన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి షాన్‌బీబీ షేక్, వర్క్ ఇన్స్పెక్టర్, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, లబ్ధిదారులు పాల్గొన్నారు గృహ నిర్మాణ పనులను వేగవంతం చేయాలని డిఎల్‌డిఒ పి.వీణాదేవి అన్నారు. గోకవరం ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిడిఒ కెవిఎస్ఎస్ఎస్. మూర్తి ఆధ్వర్యంలో గ్రామ దత్తత అధికారులకు ఇంజనీరింగ్ సహాయకులకు వెలుగు సిబ్బందికి పంచాయతీ కార్యదర్శులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సమావేశాన్ని ఉద్దేశించి డిఎల్‌డిఒ పి.వీణాదేవి మాట్లాడుతూ గోకవరం మండలంలోని నవరత్నాల్లో భాగంగా 1,465 మంది లబ్ధిదారులకు గృహ నిర్మాణాలు మంజూరు చేసినట్టు చెప్పారు. మండలంలో ఉగాది నాటికి 126 గృహాలను పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారన్నారు.

నన్నయ మహిళా క్రికెట్ టీమ్ ఎంపిక

ప్రజాశక్తి-రాజానగరం

ఆదికవి నన్నయ యూనివర్సిటీ స్పోర్ట్స్ బోర్డు ఆధ్వర్యంలో శనివారం మహిళా క్రికెట్ టీమ్ సెలక్షన్స్ నిర్వహించారు. ఈ సెలక్షన్స్‌లో నరసాపురానికి చెందిన డాక్టర్ ఆర్.సునీల్, పెనుగొండకు చెందిన ఎన్.విజయసారిథి హాజరై 16 మంది క్రీడాకారులను యూనివర్సిటీ టీమ్‌గా ఎంపిక చేశారన్నారు. వీరంతా ఈనెల 28 నుండి వచ్చే నెల 5వ తేదీ వరకూ మైసూరు పట్టణంలో నిర్వహించే సౌత్ జోన్ అంతర్ విశ్వవిద్యాలయ పోటీలకు హాజరవుతారని చెప్పారు. దీనికి టీమ్ మేనేజర్‌గా యూనివర్సిటీ క్రికెట్ కోచ్ వి.సొలోమాన్ దేవానంద్ హాజరవుతారు. క్రీడాకారులను స్పోర్ట్స్ బోర్డు కోఆర్డినేటర్ డాక్టర్ కె.సుబ్బారావు, సెక్రటరీ డా.బి.రామగోపాల్లు అభినందించారు.

నేరాలు ఘోరాలు

అంతర్ జిల్లా దొంగల ముఠా అరెస్ట్

ప్రజాశక్తి-అమలాపురం

అంతర్ జిల్లా దొంగల ముఠాను అమలాపురం పోలీసులు శనివారం అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా అమలాపురం పట్టణ పోలీస్ స్టేషన్ వద్ద ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో డిఎస్‌పి వై.మాధవరెడ్డి ఈ వివరాలు వెల్లడించారు. రాజమహేంద్రవరానికి చెందిన ఒక మైనర్‌తో సహ నలుగురు సభ్యులున్న ముఠాను అరెస్ట్ చేశామని తెలిపారు. నిందితుల నుంచి రూ.7,74,500 విలువైన చోరీ సొత్తు స్వాధీనం చేసుకున్నామన్నారు. ఇందులో 56 గ్రాముల బంగారు ఆభరణాలు, మూడు కేజీల వెండి వస్తువులు, రెండు బైకులు, రూ.20 వేల నగదు ఉందన్నారు. కేసు ఛేదించిన అమలాపురం పట్టణ సిఐ సిహెచ్.కొండలరావు, అమలాపురం సిసిఎస్ సిఐ గోవిందరాజులు, ఎస్ఐ బి.ప్రభాకరరావు పోలీసు సిబ్బందిని ఎస్‌పి సుధీర్‌కుమార్ రెడ్డి, డిఎస్‌పి మాధవరెడ్డి ప్రత్యేకంగా అభినందించారు.

ట్రాన్స్ జెండర్ బలవన్మరణం

ప్రజాశక్తి -రాజమహేంద్రవరం

ప్రేమించిన వ్యక్తి మరో వ్యక్తితో చనువుగా ఉంటున్నాడన్న కారణంతో స్థానిక సింహాచలం నగర్‌కు చెందిన ట్రాన్స్ జెండర్ ఆత్మహత్యకు పాల్పడింది. త్రీటౌన్ పోలీసులు తెలిపిన వివరాల మేరకు సింహాచలం నగర్‌లో నివాసముంటున్న ట్రాన్స్ జెండర్ మోర్త ప్రణీత(29) అదే ప్రాంతానికి చెందిన పట్టా శ్రీను కొంతకాలంగా ప్రేమించుకుంటున్నారు. ఇటీవల పట్టా శ్రీను మరో ట్రాన్స్ జెండర్‌తో చనువుగా ఉంటున్నాడని తెలిసి ప్రణీత ఫోన్లో నిలదీసింది. దీంతో ఇరువురి మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. మనస్తాపం చెందిన ప్రణీత ఈ నెల 19న పురుగుమందు తాగింది. చికిత్స నిమిత్తం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో ప్రణీత మృతి చెందింది.

ఉరేసుకుని వ్యక్తి ఆత్మహత్య

ప్రజాశక్తి - రామచంద్రపురం

కె.గంగవరం గ్రామానికి చెందిన బసవ రాజు సుబ్రహ్మణ్యం(38) తన గదిలో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. గమనించిన అతని తల్లి పోలీసులకు సమాచారం ఇచ్చింది. ఆత్మహత్యకు కారణాలు తెలియ రాలేదు. మతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రామచంద్రపురం ఏరియా ఆసుపత్రి తరలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ చిరంజీవి తెలిపారు.

ఆత్మహత్యకు పాల్పడిన వ్యక్తి మృతి

ప్రజాశక్తి - గోపాలపురం

మనస్థాపంతో విషం తాగి ఆత్మహత్యకు పాల్పడిన యర్రవరానికి చెందిన వీరవెంకట్రావు(32) శనివారం మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు యర్రవరం గ్రామానికి చెందిన వీరవెంకట్రావు మద్యానికి భానిసయ్యాడు. దీంతో అతని భార్య పిల్లలను తీసుకుని పుట్టింటికి వెళ్లిపోయింది. మనస్థాపానికి గురైన వెంకట్రావు ఈనెల 20న విషం తాగాడు. వెంటనే కుటుంబ సభ్యులు రాజమహేంద్రవరం ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో శుక్రవారం రాత్రి మృతి చెందారు. ఈ మేరకు కేసు నమోదు చేశామని ఎస్ఐ కె.రామకృష్ణ తెలిపారు.

బైక్ దొంగల ముఠా అరెస్ట్

ప్రజాశక్తి - కాకినాడ క్రైం

కాకినాడ జిల్లాలో వివిధ చోట్ల మోటార్ బైక్‌ల దొంగతనాలు పాల్పడుతున్న ఒక ముఠాను పోలీసులు అరెస్ట్ చేశారు. వీరి నుంచి రూ.16 లక్షల విలువైన 40 బైకులను పోలీసులు స్వాధీనం చేసుకు న్నారు. కాకినాడ ఎస్‌పి ఎంజరవీంద్రనాథ్‌బాబు శనివారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఈ వివరాలు వెల్లడించారు.కాకినాడ క్రైం డిఎస్‌పి రాంబాబు బృంతం ఈనెల 20న ఆరుగురిని అరెస్ట్ చేసిందన్నారు. చెడు అలవాట్లకు బానిసై, సులభంగా డబ్బు సంపాదించాలని ఉద్దేశంతో ఏడాదిగా వీరు బైకులను దొంగిలిస్తున్నారన్నారు. ఆరుగురులో ఒక నిందితుడు కరప మండలం నడకుదురుకు చెందిన పట్టా హరీష్ 2017 నుంచి బైకు చోరీలకు పాల్పడుతున్నాడన్నారు. కొన్నిసార్లు జైలుకు కూడా వెళ్లాడని తెలిపారు. రామచంద్రపురానికి చెందిన షాజహాన్‌ను అరెస్ట్ చేసి రూ.50 వేల విలువచేసే 10 సైకిళ్లను కూడా పోలీసులు స్వాధీనం చేసుకున్నారని తెలిపారు.

ఎంఎల్ఎ రాజా, చందనలను సత్కరిస్తున్న తాడాల, విష్ణు తదితరులు

వైసిపి జెఎస్‌సి కడియం ఇన్‌ఛార్జిగా తాడాల

ప్రజాశక్తి - కడియం

వైసిపి జెఎస్‌సి కడియం మండలం ఇన్‌ఛార్జిగా తాడాల చక్రవర్తి నియమితులయ్యారు. రాష్ట్ర జెఎస్‌సి కన్వీనర్ ప్రతాప్‌రెడ్డి, హోం మంత్రి తానేటి వనిత, వైసిపి జిల్లా అధ్యక్షులు జక్కంపూడి రాజా, ఎంపీలు పిల్లి సుభాష్ చంద్రబోస్, మార్గాని భరత్, అనపర్తి, గోపాలపురం, నిడదవోలు ఎంఎల్‌ఎలు, వైసిపి రాజమహేంద్రవరం రూరల్ కో-ఆర్డినేటర్ చందన నాగేశ్వరరావు తదితరులు రాజమహేంద్రవరం ఆర్ అండ్ బి అతిథిగృహంలో జరిపిన జిల్లా స్థాయి పార్టీ సమావేశంలో తాడాల పేరును ప్రకటించారు. గత ఎన్నికల్లో కడియం మండల బూత్ కన్వీనర్‌గా కొనసాగిన తాడాలను ప్రస్తుతం ఎన్నికల కమిటీలో మండల ఇన్‌ఛార్జిగా నియమించారు. గృహ సారథులను సమన్వయం చేసుకుంటూ పనిచేయాలని సూచించారు. అలానే రూరల్ మండల జెఎస్‌సిగా కొంతమూరుకు చెందిన తాటికొండ విష్ణు, అర్బన్ వార్డుల అధ్యక్షునిగా రాజమౌళి నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఎంఎల్‌ఎ రాజా, కో-ఆర్డినేటర్ చందనలను చక్రవర్తి, విష్ణు సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. జెఎస్‌సి చైర్మన్ ప్రతాప రెడ్డి సత్కరించి పూల మొక్కను అందించారు.

సంకల్పం ఉంటే ఛాంపియన్ కావొచ్చు

ప్రజాశక్తి - సామర్లకోట రూరల్

ఏదొక రంగంలో ఛాంపియన్ కావాలని గట్టిగా సంకల్పిస్తే వారు ఛాంపియన్లుగా నిలుస్తారని ఆసియా ఖండం స్ట్రాంగ్ మెన్ వరల్డ్ గిన్నీస్ రికార్డు పొందిన మనోజ్‌కుమార్ చోప్రా పిలుపునిచ్చారు. మాధవపట్న మార్షల్ హైస్కూల్లో విద్యార్థులకు ప్రిన్సిపల్ స్వర్ణ మంజుల, డైరెక్టర్ వల్లూరి నోవాహుల ఆధ్వర్యంలో ప్రత్యేక మోటివేషన్ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఆసియా ఖండం నుంచే బలవంతుడైన వ్యక్తిగా గిన్నిస్ రికార్డు కెక్కిన మనోజ్‌కుమార్ చోప్రా తన బందంతో విచ్చేసి పలు ప్రదర్శనలు ఇచ్చారు. 1,000 పేజీలు గల పుస్తకాల బండిల్‌ను సగానికి చించివేసి, వంట గదిలో ఉపయోగించే నాన్ స్టిక్ పాన్‌ను దోశ మాదిరిగా చేతులతో మడత పెట్టి, సాఫ్ట్ బాల్ క్రీడకు ఉపయోగించే బ్యాట్‌ను అమాంతంగా రెండు ముక్కలుగా విరిచి, బీరు బోటిల్‌ను అరచేతితో మూతిపై కొట్టడం వంటి అడ్వెంచర్లను ప్రయోగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఇప్పటివరకు 55 దేశాలలో ప్రదర్శనలు ఇచ్చానన్నారు. విద్యార్థులు ఇలాంటి విన్యాసాలను ఇంటి వద్ద ప్రయత్నించరాదన్నారు. అనుభవజ్ఞులైన కోచ్‌ల సమక్షంలోనే వీటిని ప్రయత్నించాలన్నారు. ఈ కార్యక్రమంలో బిషప్ రిచర్డ్ ఫెన్నర్, రెవరెండ్ కృష్ణాఫర్, బిషప్ సిఫినస్ తదితరులు పాల్గొన్నారు. మనోజ్ కుమార్ చోప్రాను పాఠశాల డైరెక్టర్ వల్లూరి నోవాహు, ప్రిన్సిపల్ స్వర్ణమంజుల ఆధ్వర్యంలో పూలమాలలతో ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో కాకినాడ రేమా మినిస్ట్రీస్ డైరెక్టర్ రెవరెండ్ డాక్టర్ కటకం రాజేష్‌బాబు, జగ్గంపేటకు చెందిన రెవరెండ్ జాన్ డానియల్, పాఠశాల అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.

అట్లపెనాన్ని అవలీలగా వంచేస్తున్న మనోస్‌కుమార్‌చోప్రా

ఊపందుకుంటున్న ఉద్యమాలు

గోదారి గలగలలు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం ప్రతినిధి

ప్రజా వ్యతిరేక విధానాలపై జిల్లాలో ఉద్యమాలు ఒకొక్కటిగా ఊపందుకుంటున్నాయి. రాష్ట్రంలో జరిగిన కార్మిక, కర్షక, అభ్యుదయ ప్రజా ఉద్యమాల్లో జిల్లాకు ప్రత్యేక స్థానం ఉంది. ఇక్కడ జరిగిన ఉద్యమాలు రాష్ట్ర వ్యాప్తంగా చర్చనీయాంశమైనవి కోకొల్లలు. అదే ఒరవడిని కొనసాగించేందుకు ప్రజాస్వామ్య వాదులు, ప్రగతిశీల శక్తులు సన్నద్ధమవుతున్నారు. ఎపి పేపరు మిల్లు యాజమాన్యం పరంపర-2 పేరుతో అక్రమాలకు తెరలేపిన విషయం విదితమే. కన్వేక్షన్లుగా కార్మికులకు రావల్సిన అగ్రిమెంట్, ఇతర హక్కులను సైతం అమలు చేయకపోవటంతో మిల్లులోని 8 కార్మిక సంఘాలు ఏకతాటిపైకి వచ్చి సమరశంఖం పూరించాయి. ఈ ఆందోళనలకు అధికార పార్టీతో పాటు, ప్రతిపక్ష పార్టీల ప్రతినిధులు సైతం పాల్గొని మద్దతు ప్రకటించారు. ఓవైపు అధికార యంత్రాంగం యాజమాన్యంతో చర్చలు జరుపుతున్నప్పటికీ యాజమాన్యం మరింత దూకుడుగా వ్యవహరిస్తుండటంతో విమర్శలు వినిపిస్తున్నాయి. కొత్త అభ్యర్థులకు ఆఫర్ లెటర్లు జారీ చేయటమే దీనికి కారణం. అక్రమాలు జరిగాయంటూ ఆందోళనలు జరుగుతున్నప్పటికీ పేపరు మిల్లు యాజమాన్యం మొండిగా వ్యవహరించడం వెనుక ఎవరున్నారనే ప్రశ్న ఉత్పన్నమవుతోంది. జిల్లా వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారుతోంది.

ఎస్‌సి, ఎస్‌టి సబ్‌ప్లాన్ కోసం...

వామపక్ష పార్టీలు, దళిత సంఘాలు ఏకతాటిపైకి వచ్చి పోరాటి సాధించుకున్న ఎస్‌సి, ఎస్‌టి సబ్‌ప్లాన్ కొనసాగింపుకు జిల్లా వ్యాప్త ఉద్యమానికి రంగం సిద్ధమవుతోంది. కెవిపిఎస్ ఆధ్వర్యంలో 2013లో జిల్లాలో విశాల పోరాటం జరిగిన విషయం విదితమే. సబ్‌ప్లాన్ గడువు ముగుస్తున్న నేపథ్యంలో మరో సారి ఉద్యమానికి శ్రీకారం చుడుతున్నారు. ఇప్పటికే ఉమ్మడి జిల్లాలో కలెక్టరట్ల వినతిపత్రాలు అందజేయటంతో పాటు, ప్రత్యక్ష ఆందోళనలు జరుగుతున్నాయి. అదే విధంగా దళిత సంఘాలతో రౌండ్‌టేబుల్ సమావేశాలు, చర్చలు జరుగుతున్నాయి. ఈ సమావేశాల్లో జిల్లాలోని దళిత, అభ్యుదయ, ప్రజాస్వామ్య వాదులతో పాటు వామపక్ష పార్టీలు, ప్రజా, కార్మిక సంఘాల ప్రతినిధులు భాగస్వాములవుతున్నారు. గడిచిన పదేళ్లలో ఎస్‌సి, ఎస్‌టి సబ్ ప్లాన్ నిధులు చేసిన దుర్వినియోగంపైనా చర్చ నడుస్తోంది. దుర్వినియోగమైన నిధులు సాధించుకోవటంతో పాటు సబ్‌ప్లాన్ కొనసాగింపే లక్ష్యమనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఈ నెల 23తో గడువు ముగియటంతో ప్రభుత్వ వైఖరి వెల్లడించాల్సి ఉంది. దళిత, గిరిజనుల ఆకాంక్షలకు భిన్నంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్లయితే రాబోయే ఎన్నికల్లో తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని పలువురు దళిత, గిరిజన సంఘాల నాయకులు, ప్రజాస్వామ్య వాదులు హెచ్చరిస్తున్నారు.

హెచ్చరికలు పటాపంచలు

జూదాలు, కోడిపందేలను నిర్వహించరాదని, నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని అధికారులు చేసిన హెచ్చరికలు పటాపంచలయ్యాయి. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో కోడి పందేలు ఎప్పటిలానే విస్తృతంగా జరిగాయి. ఈ కార్యక్రమాలు ప్రజా ప్రతినిధులే ప్రారంభించడం పలు విమర్శలకు దారి తీసింది. రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గిన పోలీసులు ఎప్పటిలానే ప్రేక్షకపాత్ర పోషించారు. దీంతో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా సుమారు రూ.300 కోట్ల వరకూ చేతులు మారాయి. అయితే గతంతో పోల్చితే కోనసీమ, తూర్పుగోదావరి జిల్లాల్లో కొంత మేర పందేలు తగ్గాయి. కాకినాడ జిల్లాలో మాత్రం యథావిధిగా కొనసాగాయి.

వైసిపి హయాంలో సామాన్యుల బతుకు దుర్భరం

ప్రజాశక్తి - సామర్లకోట రూరల్, కాకినాడ, కరప

వైసిపి పాలనలో సామాన్యుల బతుకు దుర్భరంగా మారిందని పెద్దాపురం ఎంఎల్ఎ నిమ్మకాయల చిన రాజప్ప అన్నారు. శనివారం సామర్లకోట మండలం చంద్రంపాలెంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర భవిష్యత్తు ఉన్నతంగా ఉండాలంటే చంద్రబాబును సిఎంను చేయాలన్నారు. వైసిపి ప్రభుత్వ హయాంలో ప్రజలు నానా ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ఇవి పోవాలంటే టిడిపిని గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో కె.రామారావు, ఎ.శ్రీహరిరావు, టి.అచ్యుతరామయ్య, బాబ్జి తదితరులు పాల్గొన్నారు. కాకినాడలోని 44, 46వ డివిజన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో మాజీ ఎంఎల్ఎ వనమాడి కొండబాబు పాల్గొన్నారు. వైసిపి ప్రభుత్వం ఆలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను తెలుపుతూ స్థానిక ప్రజలకు కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు డివిజన్లో నెలకొన్న పలు సమస్యలను కొండబాబుకు తెలిపారు. కొండబాబు మాట్లాడుతూ వైసిపి హయాంలో అన్ని ధరలూ ఆకాశాన్నంటాయన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో జె-ట్యాక్స్‌లు చెల్లించలేక వ్యాపార సంస్థలు రాష్ట్రాన్ని వదిలి వెళ్లిపోతున్నాయన్నారు. రానున్న ఎన్నికల్లో వైసిపికి తగిన బుద్ధి చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎం.వీరు, పి.రాజు, సిహెచ్.రవి, జి.చిన్న, కె.అప్పారావు, టి.వెంకటలక్ష్మి, జె.జ్యోతి తదితరులు పాల్గొన్నారు. కరప మండలం పాతర్లగడలో ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాకినాడ రూరల్ మాజీ ఎంఎల్ఎ పిల్లి అనంతలక్ష్మి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్‌పిటిసి బుంగా సింహాద్రి, మాజీ ఎంపిపి జి.శ్రీనివాసరావు, నాయకులు పాల్గొన్నారు.

సామర్లకోట రూరల్ చంద్రంపాలెంలో మాట్లాడుతున్న ఎంఎల్ఎ చినరాజప్ప

ఘనంగా చొల్లంగి తీర్థం

ప్రజాశక్తి - తాళ్లరేవు, కరప

తాళ్లరేవు, కరప మండలాల్లో జరిగిన చొల్లంగి తీర్థానికి యాత్రికులు పోటెత్తారు. తాళ్లరేవు మండలం చొల్లంగిలో మేళతాళాలతో అప్పన్న ఎద్దుల ఊరేగింపు జరిగింది. మహిళలు గరగలను ఎత్తుకుని సంగమేశ్వరుని దర్శనానికి తరలి వెళ్లారు. చొల్లంగి ఆంజనేయస్వామి ఆలయంలో ఎంఎల్ఎ పొన్నాడ వెంకటసతీష్‌కుమార్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. కరప మండలం ఉప్పలంక మొండి చోల్లంగి రేవు వద్ద, చోల్లంగి అమావాస్య తీర్థానికి యాత్రికులు పోటెత్తారు. ఎంఎల్ఎ కురసాల కన్నబాబు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయన వెంట జడ్‌పిటిసి సభ్యులు యాళ్ల సుబ్బారావు, ఎంపిపి పెంకే శ్రీలక్ష్మి, నాయకులు సత్తిబాబు ఉన్నారు. దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ పి.బాబూరావు ఆధ్వర్యంలో ఏర్పాట్లను పర్యవేక్షించారు. సర్పంచ్ బొమ్మిడి నమోమి ఆధ్వర్యంలో భోజన ఏర్పాట్లు చేశారు.

చొల్లంగిలో యాత్రికుల కోలాహలం

కానిస్టేబుల్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

ప్రజాశక్తి - కాకినాడ

కాకినాడ జిల్లాలో ఆది వారం జరగనున్న కానిస్టేబుల్ ప్రిలిమ్స్ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని ఎస్‌పి ఎం.రవీంద్రనాథ్‌బాబు తెలిపారు. శనివారం జెఎన్‌టియుకె అలూమినీ ఆడిటోరియంలో పోలీసు అధికారులకు, సిబ్బందితో ఈ మేరకు సమావేశాన్ని నిర్వహించారు. ఎస్‌పి మాట్లాడుతూ అభ్యర్థులు ఉదయం 9గంటల్లోగా పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలన్నారు. 10 గంటల తరువాత ఒక్క నిముషం ఆలస్యమైనా లోనికి అనుమతించబో మన్నారు. మధ్యాహ్నం 1గంట తరువాతే అభ్యర్థులను పరీక్ష కేంద్రం నుంచి బయటకు అనుమతిస్తామన్నారు. అభ్యర్థులు ఎలాంటి ఎలక్ట్రానిక్ వస్తువులు తీసుకురాకూడదన్నారు. హాల్ టికెట్‌తో పాటు ఒక ఒరిజినల్ ఫొటో గుర్తింపు కార్డు, పెన్సిల్, బ్లూ లేదా బ్లాక్ బాల్ పెన్ను మాత్రమే తీసుకురావాలన్నారు. అభ్యర్థులు అవకతవకలకు పాల్పడితే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామన్నారు. జిల్లాలో ఉన్న అన్ని పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంటుందన్నారు. పరీక్షా కేంద్రాలకు దగ్గరలో గల జిరాక్స్ షాపులు, ఇంట ర్నెట్ సెంటర్లను మూసివేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్‌పి పి.శ్రీనివాస్, డిఎస్‌పి పి.మురళీకృష్ణారెడ్డి, ఎస్‌బి డిఎస్‌పి ఎం.అంబికా ప్రసాద్, క్రైం డిఎస్‌పి ఎస్.రాంబాబు, ఎఆర్ డిఎస్‌పి వెంకట అప్పారావు, సర్పవరం ఎస్ఐ ఎ.మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు. అలాగే పెద్దాపురం మున్సిపల్ సెంటర్‌లోని అంబేద్కర్ భవనంలో పరీక్షల నిర్వహణకు సంబంధించి పోలీసులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఎస్‌పి మాట్లాడారు. పెద్దాపురం పోలీస్ సబ్ డివిజన్ పరిధిలో ఈ పరీక్షలకు సంబంధించి 4 కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. సూరంపాలెం ఆదిత్య, ప్రగతి కళాశాలలు, పెద్దాపురంలోని మహారాణి కళాశాల, దివిలి కిట్స్ ఇంజినీరింగ్ కళాశాలల్లో పరీక్షలు నిర్వహిస్తామన్నారు. అడిషనల్ ఎస్‌పి సత్యనారాయణ, డిఎస్‌పి మొగిలి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

హాజరైన సిబ్బంది(ఇన్‌సెట్‌లో మాట్లాడుతున్న ఎస్‌పి రవీంద్రనాథ్‌బాబు

సమస్యల పరిష్కారం కోసమే గడపగడపకూ...

ప్రజాశక్తి - తాళ్లరేవు

ప్రజా సమస్యల పరిష్కారానికి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఎంఎల్ఎ పొన్నాడ వెంకటసతీష్‌కుమార్ తెలిపారు. ఉప్పంగలలో 2వ రోజు గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ముమ్మిడివరం ఎంఎల్ఎ పొన్నాడ వెంకటసతీష్‌కుమార్ శనివారం నిర్వహించారు. ఎంపిపి రాయుడు సునీత, స్థానిక సర్పంచ్ శాఖ శంకరుడు, స్థానిక నాయకులతో కలిసి ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం ద్వారా చేకూరిన లబ్ధిని వివరించారు. గ్రామంలో మంచినీటి సమస్య తీర్చేందుకు రూ. 29 లక్షల ఒఎన్‌జిసి సిఎస్ఆర్ నిధులతో 40 వేల లీటర్ల వాటర్ ట్యాంక్ నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు. ఆయన వెంట లచ్చిపాలెం సొసైటీ చైర్మన్ దవులూరి శ్రీరామచంద్రమూర్తి, వైస్ ఎంపిపి దూళిపూడి నాగేంద్రప్రసాద్, కె.నాగరాజు, ఇంజరం సర్పంచ్ ఎం.శివరామప్రసాద్, పి. రత్నకుమారి, ఎస్.దాసు, కె.వెంకట్, కె.మాతరాజు, డి.జగదీశ్వరరావు, డి.పండు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



కరపత్రాలను అందిస్తున్న ఎంఎల్ఎ పొన్నాడ సతీష్‌కుమార్

ఎపిఎన్‌జిఒను విమర్శిస్తే సహించబోము

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

డబ్బై ఏళ్ల చరిత్ర గల ఎపిఎన్‌జిఒ సంఘాన్ని విమర్శిస్తే సహించేది లేదని సంఘం ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షుడు గుద్దాటి రామ్మోహన్ రావు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు పి.శ్రీనివాస్ హెచ్చరించారు. శనివారం కాకినాడలోని ఎపి ఎన్‌జిఒ కార్యాలయంలో అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎపిఎన్‌జిఒ నాయకులు మాట్లాడారు. ఉద్యోగుల సమస్యలపై పోరాడకుండా స్వార్థ ప్రయోజనాల కోసం మిగిలిన సంఘాలను విమర్శించడం సరికాదని కెఆర్ సూర్య నారాయణకు సూచించారు. ఉద్యోగుల డిమాండ్ల సాధనకు, సమస్యల పరిష్కారానికి నిరంతరం పనిచేసే ఎపిఎన్‌జిఒను విమర్శిస్తే సహించేది లేదన్నారు. ఈ కార్యక్రమంలో పి.కృష్ణ, పద్మ మీనాక్షి, ఎం.వెంకటేశ్వరరావు, ఎస్.చంద్రరావు, కెవిఎన్.ప్రసాద్, అజీజ్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల పరిశీలన

ప్రజాశక్తి - పెద్దాపురం

మండలంలోని వడ్లమూర జడ్‌పి హైస్కూల్లో 2వ విడత నాడు- నేడు నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులను వైసిపి స్టేట్ ఎగ్జిక్యూటివ్ సభ్యుడు కంటే వీరరాఘవరావు శనివారం పరిశీలించారు. ప్రభుత్వ పాఠశాలల సమస్యల పరిష్కారం కోసం చేపట్టిన ఈ పనులు పూర్తి కావడం వల్ల విద్యార్థులకు ఎంతో ఉపయోగంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం ప్రసాదరావు, ఇంజినీరింగ్ అసిస్టెంట్ మురళి పాల్గొన్నారు.

సారా కాస్తే కఠిన చర్యలు

గండేపల్లి : సారా తయారీ చేసినా, విక్రయించినా కఠిన చర్యలు తప్పవని ఎస్ఇబి అడిషనల్ ఎస్‌పి పి. సోమశేఖర్ హెచ్చరించారు. శనివారం రంగంపేట ఎస్ఐ టి.రామకష్ణ ఆధ్వర్యంలో జరిగిన దాడుల్లో అడిషనల్ ఎస్‌పి పిట్ట సోమశేఖర్, సీఐ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సుమారు 40మంది సిబ్బందితో ఈ దాడులు నిర్వహించేందుకు చర్యలు చేపట్టమన్నారు

ఇళ్ల నిర్మాణాల వేగవంతానికి చర్యలు

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

ఇళ్ల నిర్మాణాల వేగవంతానికి కాంట్రాక్టర్లు, అధికారులు సమన్వయంతో పని చేయాలని అదనపు కమిషనర్ సిహెచ్.నాగ నరసింహారావు ఆదేశించారు. కార్పొరేషన్ కార్యాలయంలో శనివారం నగరపాలక సంస్థ, గృహ నిర్మాణశాఖ, మెప్మా సిబ్బంది, కాంట్రాక్టర్లుతో సమీక్షించారు. కొమరగిరి లేఅవుట్‌లో ఇళు నిర్మించుకునే లబ్ధిదారులకు స్థానికంగా ఉపాధి అవకాశాలతో పాటు, లేఅవుట్‌లో సకల మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామన్నారు. ఇళ్ల నిర్మాణాల్లో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా మరింత వేగవంతమయ్యేలా ఆయా శాఖలు కాంట్రాక్టర్లకు తోడ్పాటును అందించాలన్నారు. టిడ్కోకు సంబంధించిన లబ్ధిదారుల విషయంలో ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. లబ్ధిదారుల వాటా ఇప్పటికే అందుబాటులో ఉన్నందున పనులను వేగవంతం చేయాలన్నారు.

CHANGE OF NAME

I, KISHORE DEESHITA JAIN D/o KISHORE KUMAR(Old Name) Bearing Passport No.**K2587535** resident of D.No.8-16-16, Vankayala Vari Street, Rajamahendravaram Urban, East Godavari District. (A.P) Shall henceforth be known as **TARUN DEEKSHITA JAIN W/o TARUN VIJAY JAIN** (New Name)

నోటీసు

మహారాజశ్రీ కాకినాడ 6వ అదనపు జిల్లా జడ్జివారి కోర్టులో

I.A. 294/2020 in A.S. 74/2017

Between:
వెలుగుబంటి సత్యారావు...పిటీషనర్ / అప్పిలెంట్
మరియు
మర్రెడ్డి సత్యనారాయణ (Died) అండ్ అదర్స్
...రెస్పాండెంట్స్ / రెస్పాండెంట్స్

To,
4వ రెస్పాండెంట్ : **మోకన సూర్యనారాయణ,** S/o.రాముడు, వయస్సు 60 సం॥లు, వ్యవసాయం, డో.నెం. 3-156, హరిజనపేట, జగన్నాధగిరి, కాజులూరు మండలం, కాకినాడ JCJC లిమిట్స్.
7వ రెస్పాండెంట్ : **వీరవల్లి లక్ష్మీప్రియ,** W/o. రామభద్రరావు, వయస్సు 38 సం॥లు, R/o. ఇంద్రపాలెం, కాకినాడ రూరల్ మండలం, కాకినాడ JCJC లిమిట్స్.

పై నెంబరు అప్పీల్‌లో అప్పిలెంట్ దాఖలు చేసుకున్న I.A. 294/2020లో మీకు ఎన్నిసార్లు నోటీసులు పంపిననూ ఉద్దేశ్యపూర్వకంగా తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీ హాజరు నిమిత్తం **ది. 30-01-2023వ** తేదీన పై కోర్టువారి ఎదుట **ఉదయం గం. 10-30 ని॥లకు** మీరు స్వయముగా గాని, మీ ప్లీడరు గారి ద్వారా గాని హాజరు అయ్యి తమ ఆక్షేపణలు ఏమైనా ఉన్న యెడల శ్రీ కోర్టువారికి తెలియపరుచుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడునని తెలియపరచడమైనది.
(శ్రీ కోర్టువారి ఉత్తర్వులను అనుసరించి)

కముజు శ్రీనివాసరావు, కె. లోవరాజు
కాకినాడ.
ది. 20-1-2023 అడ్వకేట్స్, కాకినాడ

నోటీసు

మహారాజశ్రీ కాకినాడ 6వ అదనపు జిల్లా జడ్జివారి కోర్టులో

I.A. 292/2020 in A.S. 74/2017

Between:
వెలుగుబంటి సత్యారావు...పిటీషనర్ / అప్పిలెంట్
మరియు
మర్రెడ్డి సత్యనారాయణ (Died) అండ్ అదర్స్
...రెస్పాండెంట్స్ / రెస్పాండెంట్స్

To,
4వ రెస్పాండెంట్ : **మోకన సూర్యనారాయణ,** S/o.రాముడు, వయస్సు 60 సం॥లు, వ్యవసాయం, డో.నెం. 3-156, హరిజనపేట, జగన్నాధగిరి, కాజులూరు మండలం, కాకినాడ JCJC లిమిట్స్.
7వ రెస్పాండెంట్ : **వీరవల్లి లక్ష్మీప్రియ,** W/o. రామభద్రరావు, వయస్సు 38 సం॥లు, R/o. ఇంద్రపాలెం, కాకినాడ రూరల్ మండలం, కాకినాడ JCJC లిమిట్స్.

పై నెంబరు అప్పీల్‌లో అప్పిలెంట్ దాఖలు చేసుకున్న I.A. 292/2020లో మీకు ఎన్నిసార్లు నోటీసులు పంపిననూ ఉద్దేశ్యపూర్వకంగా తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీ హాజరు నిమిత్తం **ది. 30-01-2023వ** తేదీన పై కోర్టువారి ఎదుట **ఉదయం గం. 10-30 ని॥లకు** మీరు స్వయముగా గాని, మీ ప్లీడరు గారి ద్వారా గాని హాజరు అయ్యి తమ ఆక్షేపణలు ఏమైనా ఉన్న యెడల శ్రీ కోర్టువారికి తెలియపరుచుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడునని తెలియపరచడమైనది.
(శ్రీ కోర్టువారి ఉత్తర్వులను అనుసరించి)

కముజు శ్రీనివాసరావు, కె. లోవరాజు
కాకినాడ.
ది. 20-1-2023 అడ్వకేట్స్, కాకినాడ

నోటీసు

మహారాజశ్రీ కాకినాడ 6వ అదనపు జిల్లా జడ్జివారి కోర్టులో

I.A. 295/2020 in A.S. 74/2017

Between:
వెలుగుబంటి సత్యారావు...పిటీషనర్ / అప్పిలెంట్
మరియు
మర్రెడ్డి సత్యనారాయణ (Died) అండ్ అదర్స్
...రెస్పాండెంట్స్ / రెస్పాండెంట్స్

To,
4వ రెస్పాండెంట్ : **మోకన సూర్యనారాయణ,** S/o.రాముడు, వయస్సు 60 సం॥లు, వ్యవసాయం, డో.నెం. 3-156, హరిజనపేట, జగన్నాధగిరి, కాజులూరు మండలం, కాకినాడ JCJC లిమిట్స్.
7వ రెస్పాండెంట్ : **వీరవల్లి లక్ష్మీప్రియ,** W/o. రామభద్రరావు, వయస్సు 38 సం॥లు, R/o. ఇంద్రపాలెం, కాకినాడ రూరల్ మండలం, కాకినాడ JCJC లిమిట్స్.

పై నెంబరు అప్పీల్‌లో అప్పిలెంట్ దాఖలు చేసుకున్న I.A. 295/2020లో మీకు ఎన్నిసార్లు నోటీసులు పంపిననూ ఉద్దేశ్యపూర్వకంగా తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీ హాజరు నిమిత్తం **ది. 30-01-2023వ** తేదీన పై కోర్టువారి ఎదుట **ఉదయం గం. 10-30 ని॥లకు** మీరు స్వయముగా గాని, మీ ప్లీడరు గారి ద్వారా గాని హాజరు అయ్యి తమ ఆక్షేపణలు ఏమైనా ఉన్న యెడల శ్రీ కోర్టువారికి తెలియపరుచుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడునని తెలియపరచడమైనది.
(శ్రీ కోర్టువారి ఉత్తర్వులను అనుసరించి)

కముజు శ్రీనివాసరావు, కె. లోవరాజు
కాకినాడ.
ది. 20-1-2023 అడ్వకేట్స్, కాకినాడ

అప్పీల్ నోటీసు

మహారాజశ్రీ కాకినాడ 6వ అదనపు జిల్లా జడ్జివారి కోర్టులో

A.S. No. 74/2017

Between:
వెలుగుబంటి సత్యారావు ...అప్పిలెంట్
మరియు
మర్రెడ్డి సత్యనారాయణ (Died) అండ్ అదర్స్
...రెస్పాండెంట్స్

To,
7వ రెస్పాండెంట్ :
వీరవల్లి లక్ష్మీప్రియ, W/o. రామభద్రరావు వయస్సు 38 సం॥లు, R/o. ఇంద్రపాలెం, కాకినాడ రూరల్ మండలం, కాకినాడ JCJC లిమిట్స్.

పై నెంబరు అప్పీల్‌లో శ్రీ కోర్టువారు మీకు ఎన్నిసార్లు నోటీసులు పంపిననూ తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీ హాజరు నిమిత్తం **ది. 30-01-2023వ** తేదీన పై కోర్టువారి ఎదుట **ఉదయం గం. 10-30 ని॥లకు** మీరు స్వయముగా గాని, మీ ప్లీడరు గారి ద్వారా గాని హాజరు అయ్యి తమ ఆక్షేపణలు ఏమైనా ఉన్న యెడల శ్రీ కోర్టువారికి తెలియపరుచుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడునని తెలియపరచడమైనది.
(శ్రీ కోర్టువారి ఉత్తర్వులను అనుసరించి)

కముజు శ్రీనివాసరావు
కె. లోవరాజు
కాకినాడ.
ది. 20-1-2023 అడ్వకేట్స్, కాకినాడ

నోటీసు

మహారాజశ్రీ కాకినాడ 6వ అదనపు జిల్లా జడ్జివారి కోర్టులో

I.A. 293/2020 in A.S. 74/2017

Between:
వెలుగుబంటి సత్యారావు...పిటీషనర్ / అప్పిలెంట్
మరియు
మర్రెడ్డి సత్యనారాయణ (Died) అండ్ అదర్స్
...రెస్పాండెంట్స్ / రెస్పాండెంట్స్

To,
4వ రెస్పాండెంట్ : **మోకన సూర్యనారాయణ,** S/o.రాముడు, వయస్సు 60 సం॥లు, వ్యవసాయం, డో.నెం. 3-156, హరిజనపేట, జగన్నాధగిరి, కాజులూరు మండలం, కాకినాడ JCJC లిమిట్స్.
7వ రెస్పాండెంట్ : **వీరవల్లి లక్ష్మీప్రియ,** W/o. రామభద్రరావు, వయస్సు 38 సం॥లు, R/o. ఇంద్రపాలెం, కాకినాడ రూరల్ మండలం, కాకినాడ JCJC లిమిట్స్.

పై నెంబరు అప్పీల్‌లో అప్పిలెంట్ దాఖలు చేసుకున్న I.A. 293/2020లో మీకు ఎన్నిసార్లు నోటీసులు పంపిననూ ఉద్దేశ్యపూర్వకంగా తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీ హాజరు నిమిత్తం **ది. 30-01-2023వ** తేదీన పై కోర్టువారి ఎదుట **ఉదయం గం. 10-30 ని॥లకు** మీరు స్వయముగా గాని, మీ ప్లీడరు గారి ద్వారా గాని హాజరు అయ్యి తమ ఆక్షేపణలు ఏమైనా ఉన్న యెడల శ్రీ కోర్టువారికి తెలియపరుచుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడునని తెలియపరచడమైనది.
(శ్రీ కోర్టువారి ఉత్తర్వులను అనుసరించి)

కముజు శ్రీనివాసరావు, కె. లోవరాజు
కాకినాడ.
ది. 20-1-2023 అడ్వకేట్స్, కాకినాడ

నోటీసు

మహారాజశ్రీ కాకినాడ 6వ అదనపు జిల్లా జడ్జివారి కోర్టులో

I.A. 232/2017; A.S. 74/2017

Between:
వెలుగుబంటి సత్యారావు
...పిటీషనర్ / అప్పిలెంట్
మరియు
మర్రెడ్డి సత్యనారాయణ (Died) అండ్ అదర్స్
...రెస్పాండెంట్స్ / రెస్పాండెంట్స్

To,
7వ రెస్పాండెంట్ :
వీరవల్లి లక్ష్మీప్రియ, W/o. రామభద్రరావు వయస్సు 38 సం॥లు, R/o. ఇంద్రపాలెం, కాకినాడ రూరల్ మండలం, కాకినాడ JCJC లిమిట్స్.

పై నెంబరు అప్పీల్‌లో అప్పిలెంట్ దాఖలు చేసుకున్న I.A. 232/2017లో మీకు ఎన్నిసార్లు నోటీసులు పంపిననూ ఉద్దేశ్యపూర్వకంగా తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీ హాజరు నిమిత్తం **ది. 30-01-2023వ** తేదీన పై కోర్టువారి ఎదుట **ఉదయం గం. 10-30 ని॥లకు** మీరు స్వయముగా గాని, మీ ప్లీడరు గారి ద్వారా గాని హాజరు అయ్యి తమ ఆక్షేపణలు ఏమైనా ఉన్న యెడల శ్రీ కోర్టువారికి తెలియపరుచుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడునని తెలియపరచడమైనది.
(శ్రీ కోర్టువారి ఉత్తర్వులను అనుసరించి)

కముజు శ్రీనివాసరావు
కె. లోవరాజు
కాకినాడ.
ది. 20-1-2023 అడ్వకేట్స్, కాకినాడ

నోటీసు

మహారాజశ్రీ కాకినాడ 6వ అదనపు జిల్లా జడ్జివారి కోర్టులో

I.A. 291/2020 in A.S. 74/2017

Between:
వెలుగుబంటి సత్యారావు...పిటీషనర్ / అప్పిలెంట్
మరియు
మర్రెడ్డి సత్యనారాయణ (Died) అండ్ అదర్స్
...రెస్పాండెంట్స్ / రెస్పాండెంట్స్

To,
4వ రెస్పాండెంట్ : **మోకన సూర్యనారాయణ,** S/o.రాముడు, వయస్సు 60 సం॥లు, వ్యవసాయం, డో.నెం. 3-156, హరిజనపేట, జగన్నాధగిరి, కాజులూరు మండలం, కాకినాడ JCJC లిమిట్స్.
7వ రెస్పాండెంట్ : **వీరవల్లి లక్ష్మీప్రియ,** W/o. రామభద్రరావు, వయస్సు 38 సం॥లు, R/o. ఇంద్రపాలెం, కాకినాడ రూరల్ మండలం, కాకినాడ JCJC లిమిట్స్.

పై నెంబరు అప్పీల్‌లో అప్పిలెంట్ దాఖలు చేసుకున్న I.A. 291/2020లో మీకు ఎన్నిసార్లు నోటీసులు పంపిననూ ఉద్దేశ్యపూర్వకంగా తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీ హాజరు నిమిత్తం **ది. 30-01-2023వ** తేదీన పై కోర్టువారి ఎదుట **ఉదయం గం. 10-30 ని॥లకు** మీరు స్వయముగా గాని, మీ ప్లీడరు గారి ద్వారా గాని హాజరు అయ్యి తమ ఆక్షేపణలు ఏమైనా ఉన్న యెడల శ్రీ కోర్టువారికి తెలియపరుచుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడునని తెలియపరచడమైనది.
(శ్రీ కోర్టువారి ఉత్తర్వులను అనుసరించి)

కముజు శ్రీనివాసరావు, కె. లోవరాజు
కాకినాడ.
ది. 20-1-2023 అడ్వకేట్స్, కాకినాడ

బహిరంగ ప్రకటన

రాజమండ్రి, జాంపేట నివాసస్తులైన **సయ్యద్ గౌస్ మొహిద్దీన్,** అడ్వకేట్ & నోటరీ గారి భార్య **చానున్నీస బేగం** జారీ చేస్తున్న బహిరంగ ప్రకటన.

డా॥బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, కొత్తపేట గ్రామ నివాసస్తులైన పఠాన్ అహ్మదున్నీస బేగం, పఠాన్ ఖాన్ అబ్దుల్ ఖాదర్ (లేట్) గార్లు నాకు తల్లితండ్రులై యున్నారు. నా తండ్రి జీవిత కాలములో కొత్తపేట గ్రామము కళానగర్ నందు అసెస్మెంట్ నెం.2199 స్థలము తన పిత్రాజీతపు ఆదాయముతో కొని నా తల్లి పేరున రిజిస్టర్ చేయించి తన పిత్రాజితపు ఆదాయముతో మా తండ్రి గారు డో.నెం.7-210 గల ఇల్లు నిర్మాణము జరపి అభివృధి పరిచినారు సదరు ఆస్థి మా కుటుంబము యొక్క ఉమ్మడి ఆస్థి అయి ఉన్నది నా తల్లి, మరియూ నా అక్కా తముళ్ళు అయిన పఠాన్ బీబీ అలిమున్నీసా బేగం పఠాన్ నూర్ అలీ ఖాన్, పఠాన్ దావూద్ అలీ మీరా, పఠాన్ హమీద్ బడే షామ్ అనే బాజీ ఏకమై మా ఉమ్మడి ఆస్థిని హైదరాబాదు నివాసస్తులైన నూరూల్లా షరీఫ్ గారికి 2018లో విక్రయించినట్లు రిజిష్టర్ దస్తావేజు నెం.2486/2018గా సృష్టించడమైనది. సదరు విక్రయము చెల్లదని సదరు ఆస్థినందు నాకుసహితము వాటా ఉన్నదని కొత్తపేట గ్రామములో గౌరవనీయులైన జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో దావా నెం. 213/2022 ఐ.ఏ.నెం.1/2022 దాఖలు పరిచినాను.

నా తండ్రి గారికి పలివెల గ్రామము నందుగల శ్రీఉమా కొప్పులింగేశ్వర స్వామి రైస్మిల్ నందు వాటా గలదు. సదరు నా తండ్రి గారి వాటానందు నాకు సహితము వాటా గలదు. సదరు నా తండ్రి గారికి గల ఆస్థులయందు నా ప్రమేయము లేకుండా ఎలాంటి విక్రయాలు చేసిననూ కొన్నవారు నష్టపోదురని ఈ బహిరంగ ప్రకటన ద్వారా తెలియపచడమైనది.

ఇట్లు
చానూన్నీస బేగం